TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguj yothidaily.in

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 124 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | సోమవారం 14 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

# ఫలితాలు కనిపించాలి!

### రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి

- వారి గళాన్ని వినిపిస్తున్నాం.. అందుకే బ్రిక్స్‌పై నమ్మకం
- బ్రిక్స్ కూటమిపై గ్లోబల్ సౌత్ దేశాలకు విశ్వాసం పెరిగిందన్న మోదీ

### 'బ్రిక్స్ పగ్గాలు చైనాకు.. ఇకపై ఫలితాలు చూపించాల్సిందే'

బ్రిక్స్ ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ

దిల్లీ డిక్లరేషన్‌ను కాలపరిమితితో అమలు చేయాలని బ్రిక్స్ దేశాలకు మోదీ సూచన

బ్రిక్స్ ఇక కేవలం దేశాల కూటమి కాదని, పరిష్కారాల వ్యవస్థ అన్న ప్రధాని

*గ్లోబల్ సౌత్ దేశాలు ప్రపంచ సంక్షోభాల విషయంలో ముందు వరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే విషయంలో మాత్రం వెనుక వరుసలో ఉండిపోతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇకపై గ్లోబల్ సౌత్ నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదని.. నియమాలు రూపొందించేవిగా ఎదగాలని ఆకాక్షించారు. భిన్నత్వమే బ్రిక్స్ దేశాల బలమని అన్నారు. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.*

## మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు

- భారత్‌పై దాడి చేయాలనే ఆలోచన వస్తే
- శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా ప్రధాని మోదీ చేశారు
- 2047 నాటికి దేశం అన్ని రంగాల్లో ముందుంటుందనే విశ్వాసాన్ని మోదీ ప్రజలకు కలిగించారన్న షా
- మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని స్పష్టం
- డీకాలనైజేషన్ అంటే సత్యాన్ని ప్రామాణికంగా చూపడమేనని వ్యాఖ్య

## రేవంతన్న మాస్ లీడర్

- మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోను
- వరంగల్‌లో కార్యకర్తల భేటీలో కొండా సురేఖ దంపతులు కీలక వ్యాఖ్యలు
- కొండా సురేఖను సారీ చెప్పమన్నారని, కానీ అందుకు ఆమె అంగీకరించలేదు
- కాంగ్రెస్‌లోనే ఉంటామని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే తమ లక్ష్యం

పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
ఏజెంట్లకు
వినాయక చవితి
శుభాకాంక్షలు

వినాయక చవితి సందర్భంగా
నేడు కార్యాలయానికి సెలవు.
కావున రేపు (మంగళవారం)
పత్రిక వెలువడదు.
పునర్దర్శనం బుధవారం.

## దక్షిణాఫ్రికాతో ఆర్థిక బంధంపై ఫోకస్

- కీలక దేశాధినేతలతో మోదీ వరుస భేటీలు
- కజకిస్థాన్ అధ్యక్షుడు టోకయేవ్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు
- ఫిలిప్పీన్స్, ఉగాండా, దక్షిణాఫ్రికా, బురుండి నేతలతో కూడా భేటీలు
- వాణిజ్యం, వ్యూహాత్మక భాగస్వామ్యం, గ్లోబల్ సౌత్‌పై ప్రధానంగా చర్చలు

## భారతీయ భాషలు దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు

ప్రజలకు జాతీయ హిందీ దినోత్సవ శుభాకాంక్షలు

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్

భారతదేశ భిన్నత్వంలో ఏకత్వానికి భారతీయ భాషలు ప్రతిబింబాలని, అవి దేశ సమున్నత సాంస్కృతిక వారసత్వానికి అమూల్యమైన ప్రతీకలని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ఈ నెల 14 వ తేదీన జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా ప్రజలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. హిందీతో పాటు భారతీయ భాషల పరిరక్షణ, ప్రోత్సాహం ద్వారా మన - మిగతా 7లో

## ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం

- రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చింది
- హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ
- ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ
- ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు
- భవిష్యత్ ఉంటుందని రోశయ్య ఆనాడే సలహా ఇచ్చారు

హైదరాబాద్

ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారన్న సీఎం రేవంత్ రెడ్డి పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారని స్పష్టం చేసారు. ఆయన ఇవాళ హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నముఖ్యమంత్రి ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఆర్యవైశ్య సోదరులు పేదలకు ఉదారంగా అప్పు ఇస్తారని, తాను సుదీర్ఘ కాలం రాజకీయాల్లో రాణిస్తానని మాజీ సీఎం - మిగతా 7లో

## బ్యాగు బ్రాండెడే బియ్యమే రేషన్?

- పక్కదారి పడుతున్న సన్నబియ్యం
- రూ.2 లక్షల విలువ చేసే బియ్యం స్వాధీనం
- పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టిస్తున్నారు
- ఈ నేపథ్యంలోనే బ్రాండెడ్ పేరుతో అధిక ధరకు విక్రయిస్తున్న ముఠా
- పాలిష్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

హైదరాబాద్

పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. కొందరు అక్రమార్కులు అడ్డదారుల్లో బియ్యాన్ని సేకరించి వాటిని మిల్లుల్లో పాలిష్ చేయించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. కొందరు ఇదే బియ్యాన్ని సీఎంఆర్‌కు తిరిగి అంటగడుతున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఆగస్టు నెలలో రేషన్ - మిగతా 7లో

## చైనా విషయంలో కేంద్రం వ్యూహాత్మకంగా లొంగిపోతోంది

- జిన్‌పింగ్‌తో మోదీ భేటీపై 4 ప్రశ్నలు సంధించిన కాంగ్రెస్
- మోదీ-జిన్‌పింగ్ భేటీ తర్వాత కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు
- గల్వాన్, అరుణాచల్ ప్రదేశ్‌పై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన కాంగ్రెస్
- చైనాతో రికార్డు స్థాయిలో పెరిగిన వాణిజ్య లోటుపై తీవ్ర ఆందోళన

# మధు యాష్కీ నాయకత్వంలో ఏఐపీసీకి కొత్త ఉత్సాహం...

**తెలంగాణలో మూడు కీలక ఎంఎస్ఎంఈ నియామకాలు**

**వృత్తి నిపుణులను ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యం: శశాంక్ పసుపులేటి**

**తెలుగు జ్యోతి 13 హైదరాబాద్:**

ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపీసీ) నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మధు యాష్కీ గౌడ్‌కు తెలంగాణ ఏఐపీసీ ఎంఎస్ఎంఈ విభాగం హృదయపూర్వక అభినందనలు తెలిపింది. ఆయన రాజకీయ, పార్లమెంటరీ అనుభవం, వృత్తి నిపుణులపై ఉన్న అవగాహన ఏఐపీసీకి కొత్త దిశను అందిస్తుందని ఏఐపీసీ ఎంఎస్ఎంఈ తెలంగాణ రాష్ట్ర అధిపతి శశాంక్ పసుపులేటి పేర్కొన్నారు. "మధు యాష్కీ గౌడ్ గారి నాయకత్వంలో పనిచేయడం మాకు గర్వంతో పాటు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. రాజకీయ నాయకత్వానికి వృత్తి నిపుణుల జ్ఞానం, అనుభవం తోడైతే క్షేత్రస్థాయి సమస్యలను ప్రభావవంతమైన విధాన చర్చలుగా మార్చవచ్చు. తెలంగాణలోని ఎంఎస్ఎంఈలు, పారిశ్రామికవేత్తలు, వృత్తి నిపుణుల గొంతును జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే మా లక్ష్యం," అని శశాంక్ తెలిపారు.

**మేధో నాయకత్వ పరంపరే ఏఐపీసీ బలం**

గతంలో శశి థరూర్, ప్రవీణ్ చక్రవర్తి వంటి ప్రముఖ మేధావులు ఏఐపీసీకి నాయకత్వం అందించగా, ఇప్పుడు మధు యాష్కీ గౌడ్ రూపంలో మరో అనుభవజ్ఞుడైన మేధో నాయకత్వం లభించడం సంస్థకు మరింత బలమని శశాంక్ పేర్కొన్నారు."శశి థరూర్, ప్రవీణ్ చక్రవర్తి నుంచి ఇప్పుడు మధు యాష్కీ గౌడ్ వరకు కొనసాగుతున్న మేధో నాయకత్వ పరంపర ఏఐపీసీ ప్రత్యేకత. ఈ నాయకత్వానికి దేశవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణుల శక్తి తోడైతే ఏఐపీసీ ప్రజా విధాన చర్చల్లో మరింత ప్రభావవంతమైన వేదికగా ఎదుగుతుంది," అని ఆయన అన్నారు.

**తెలంగాణలో మూడు కీలక నియామకాలు**

తెలంగాణలో ఏఐపీసీ ఎంఎస్ఎంఈ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేస్తూ మూడు కీలక నియామకాలు చేపట్టారు. ఏఐపీసీ ఎంఎస్ఎంఈ జాతీయ అధిపతి సుధాకర్ సుందరవేల్ ఆధ్వర్యంలో, ఏఐపీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. జిల్లెల ఆయితా రెడ్డి మార్గదర్శకత్వంలో, తెలంగాణ ఎంఎస్ఎంఈ రాష్ట్ర అధిపతి శశాంక్ పసుపులేటి నాయకత్వం, సమన్వయంతో ఈ నియామకాలు చేపట్టారు. లహరి సుమన్నును మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఎంఎస్ఎంఈ అధిపతిగా, మాచ బ్రహ్మోండం ను సిరిసిల్ల జిల్లా ఎంఎస్ఎంఈ అధిపతిగా, భూక్య పిచ్చేశ్వరరావు నాయక్‌ను ఖమ్మం జిల్లా ఎంఎస్ఎంఈ అధిపతిగా నియమించారు. ఈ సందర్భంగా ఏఐపీసీ తెలంగాణ ఎంఎస్ఎంఈ డిప్యూటీ హెడ్ అబ్దుల్లా బక్రన్ కూడా పాల్గొని నూతన జిల్లా బాధ్యులకు అభినందనలు తెలిపారు. ఆయా జిల్లాల్లోని పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను రాష్ట్ర, జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. "పదవి హోదా మాత్రమే కాదు.. పారిశ్రామికవేత్తల సమస్యలకు గొంతుకగా నిలిచే బాధ్యత. బ్యాంకు రుణాలు, చెల్లింపుల్లో జాప్యం, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, సాంకేతిక పరివర్తన, యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం వంటి అంశాలపై క్షేత్రస్థాయి నుంచి పనిచేస్తాం," అని శశాంక్ తెలిపారు.

**వృత్తి నిపుణులు ఏకతాటిపైకి రావాలి**

దేశవ్యాప్తంగా ఉన్న వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, ఐటీ నిపుణులు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, ఎంఎస్ఎంఈ ప్రతినిధులు, ఇతర మేధావులు ఒకే తాటిపైకి రావడానికి ఏఐపీసీ ప్రధాన వేదికగా నిలవాలని శశాంక్ పిలుపునిచ్చారు. "భారత్ ప్రపంచ అగ్రదేశాలతో పోటీపడుతున్న కీలక సమయంలో మన మేధోశక్తిని ఒకే దిశగా సమన్వయం చేయాలి. వృత్తి నిపుణులు, మేధావులు తమ జ్ఞానం, నైపుణ్యం, ఆవిష్కరణలతో ఏకతాటిపైకి వస్తే చైనా, జపాన్ వంటి దేశాలతో పోటీపడటమే కాకుండా వాటిని అధిగమించే సామర్థ్యం భారత్‌కు ఉంది. ఆ మేధోశక్తిని దేశ నిర్మాణంతో అనుసంధానం చేసే బలమైన వేదికగా ఏఐపీసీని తీర్చిదిద్దాలి," అని శశాంక్ స్పష్టం చేశారు.

"ఏఐపీసీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ నాయకత్వంలో, ఎంఎస్ఎంఈ జాతీయ అధిపతి సుధాకర్ సుందరవేల్ మార్గదర్శకత్వంలో, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. జిల్లెల ఆయితా రెడ్డి సహకారంతో, డిప్యూటీ హెడ్ అబ్దుల్లా బక్రన్ మరియు జిల్లా నాయకత్వంతో కలిసి తెలంగాణ ఏఐపీసీ ఎంఎస్ఎంఈ విభాగాన్ని మరింత పటిష్టం చేస్తాం," అని శశాంక్ పసుపులేటి తెలిపారు.

# ఓటు హక్కును కాపాడేందుకు అప్రమత్తంగా పనిచేయాలి

**ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దిశానిర్దేశం**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 13 (తెలుగు జ్యోతి) :**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో (ఎస్ఐఆర్) ఎలాంటి అర్హులైన పౌరుల ఓటు హక్కు కోల్పోకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా పనిచేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పిలుపునిచ్చారు. ఆదివారం శంభీపూర్ రాజు క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు, ఓటర్ల వివరాల పరిశీలన ప్రక్రియపై ప్రధానంగా చర్చించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో సరైన అవగాహన లేక కొంతమంది ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరికొందరి ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే పరిస్థితి ఏర్పడిందని నాయకులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో నోటీసులు అందుకున్న ఓటర్లకు అండగా నిలిచి, వారికి అవసరమైన

సమాచారం అందించాలని సూచించారు. నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరినీ సంప్రదించి, వారి వద్ద ఉన్న గుర్తింపు, చిరునామా తదితర సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించుకోవాలని, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారులను సంప్రదించేలా వారికి సహకరించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఓటరు తన ఓటు హక్కును కోల్పోకుండా చివరి వరకు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. "ఓటు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. ఆ హక్కును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉంది. ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన లేని వారికి వివరించి, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులుగా మనం ముందుండాలి" అని సమావేశంలో పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ప్రాంతంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, ఓటర్లకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని నాయకులకు సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, సాయిబాబా, బీఆర్ఎస్ నాయకులు రవి యాదవ్, సురేందర్ యాదవ్, కలిదిండి రోజా తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకాలపై ఉన్న శ్రద్ధ, రోడ్డు నిర్మాణంపై ఏదీ?...

**రోడ్డెక్కితే నరకదర్శనం.. 'బండి రేవు' దాటాలంటే ప్రాణసంకటం!...**

**చింతకాని సెప్టెంబర్ 13 తెలుగు జ్యోతి ప్రతినిధి;**

పాలకులు మారినా, ఏళ్ళు గడుస్తున్నా తమ తలరాతలు మాత్రం మారడం లేదని నాగులవంచ, పాతర్లపాడు, రాంపురం గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగులవంచ అంబేద్కర్ సెంటర్ (జగ్గమ్మ హోటల్) నుంచి రైల్వే కాలనీ మీదుగా పాతర్లపాడు, రాంపురం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి గత ఐదేళ్లుగా తీవ్ర అధ్వానంగా తయారైంది. రహదారి నిండా మోకాలు లోతు గుంతలు ఏర్పడి, రాత్రి వేళల్లో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎంతో మంది ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడ్డారని వాహనదారులు వాపోతున్నారు. అట్టహాసంగా శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలు వేయడం తప్ప పనులు మాత్రం అంగుళం కూడా ముందుకు సాగడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**"బండి రేవు" వద్ద నిలిచిపోతున్న రాకపోకలు...**

మాల చెరువు, రెడ్డి చెరువులు కలిసే కీలకమైన 'బండి రేవు' ప్రాంతంలో సరైన కల్వర్టు లేకపోవడం ఈ ప్రాంత ప్రజలకు ప్రధాన శాపంగా మారింది.వర్షాకాలం వచ్చిందంటే చాలు వర్షపు నీరు రోడ్డును ముంచెత్తి, గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతున్నాయి. దీంతో బోనకల్ లేదా ఖమ్మం వెళ్లాల్సిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర వైద్య సేవల కోసం ఆస్పత్రులకు వెళ్లాలన్నా, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి దాపురించింది.

నిత్యం ప్రజలు ఉపయోగించే ప్రధాన రోడ్డును వదిలేసి, ఎక్కడో డొంక రోడ్లకు నిధులు కేటాయించడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు మండిపడుతున్నారు.

**డిప్యూటీ సీఎంకు విన్నవించినా అందని న్యాయం!...**

ఈ రహదారి మరియు 'బండి రేవు' వద్ద తక్షణమే హైలెవల్ వంతెన నిర్మించాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి స్థానికులు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించారు.అయినప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తెనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

**తక్షణమే పనులు ప్రారంభించాలి...**

కేవలం హామీలు, శిలాఫలకాలకే పరిమితం చేయకుండా రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలి. 'బండి రేవు' ప్రాంతంలో వర్షపు నీటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే వంతెన నిర్మించాలి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన ఈ సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నాగులవంచ, పాతర్లపాడు, రాంపురం గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**ఎమ్మెల్యే, పీఎస్సీ చైర్మన్ అరికెపూడి గాంధీ**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (తెలుగు జ్యోతి) :**

పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఎస్సీ చైర్మన్ అరికెపూడి గాంధీ ఆదేశాల మేరకు గత పది సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా కాలనీ ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత పదేళ్లుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, మట్టి విగ్రహాల వినియోగం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను వినియోగించి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ఆర్. రామచంద్రరావు, లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ, నర్సింగ్‌రావు, వెంకటేశ్వరరావు, సుధాకర్, సుబ్బారెడ్డి, నందు, అశ్విత్, రోహిత్, కళ్యాణ్ తదితరులు పాల్గొని కాలనీ ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

## పర్యావరణహిత మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలి

**కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, ఖమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్**

**బాలానగర్, సెప్టెంబర్ 13 (తెలుగు జ్యోతి) :**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ కోసం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ సూచనల మేరకు బాలానగర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం రాజు కలని గాంధీ బొమ్మ వద్ద ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, ఖమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివ కుమార్ గౌడ్ హాజరై విగ్రహాల పంపిణి చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నగరంలో పర్యావరణహిత మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించడాని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో మాదిరిగానే స్థానిక మున్సిపల్, పర్యావరణ శాఖ లేదా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాలను పెద్ద ఎత్తున పంపిణీ ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు పులి శ్రీకాంత్ పటేల్, అధికార ప్రతినిధి మధు మోహన్, సీనియర్ నాయకులు సత్యాపల్ రెడ్డి, మహంకాళి శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, దండు రవి గౌడ్, జల్లా శివ, జావీద్, భారత్, మహిళా నాయకురాలు సాయి భారతి, పద్మావతి, ఊర్మిళ, శ్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి నవరాత్రులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (తెలుగు జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వినాయక మండపాలలో జరిగే పూజా కార్యక్రమంలో పాల్గొనాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ ను పలు మండప నిర్వాహకులు ఆహ్వాన పత్రికలు అందజేశారు. అనంతరం జిల్లా గణేష్ మాట్లాడుతూ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాక రేపటి నుండి జరుపుకునే వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో ప్రతి కాలనీలో పూజా కార్యక్రమాలు ఆ విఘ్నేశ్వరుడు అందుకుంటాడని, ఆదిదేవుడైన విగ్నేశ్వరుడు మన విజ్ఞాలను రూపుమాపి సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగజేయాలని కోరుకున్నారు. వినాయక మండపాలను నిర్వహించే కమిటీ సభ్యులు ఈ తొమ్మిది రోజుల కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు, ట్రాఫిక్ సమస్యలు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీ వినాయక మండప కమిటీ సభ్యులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో వైభవంగా 'భావన' కవితా సంకలనం ఆవిష్కరణ: ముష్టికుంట్ల కవి కొమ్ము రవికి ఘన సత్కారం...

బోనకల్ సెప్టెంబర్ 13 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

తెలంగాణ సాయుధ పోరాటం, హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని లోటస్ పాండ్ (బంజారాహిల్స్) లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ అమర వీరుల స్మారక ట్రస్ట్ మరియు తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సాహితీ ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది.?ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అమరవీరుల స్మారక ట్రస్ట్ కార్యదర్శి ప్రతాప రెడ్డి, ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ శ్రీనివాస్, ప్రముఖ సినీ నటుడు-దర్శకుడు బాబ్జీ, అరసం రాష్ట్ర కార్యదర్శి రాపోలు సుదర్శన్ తదితరులు "భావన" అనే ప్రత్యేక కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు.

**అలరించిన కవి సమ్మేళనం -- 'నా తెలంగాణ'**

**కవితకు విశేష స్పందన..**

సంకలన ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన బృహత్ కవి సమ్మేళనంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖ కవులు తమ రచనలను విన్పించారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లా, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన ప్రముఖ ఉపాధ్యాయుడు, కవి కొమ్ము రవి తాను రచించిన "నా తెలంగాణ" కవితను సభలో సస్పష్టంగా చదివి వినిపించారు. ఆయన కవిత "భావన" సంకలనంలో ముద్రితమవ్వడమే కాకుండా, సభను ఆకట్టుకోవడంతో వేదికపై ప్రముఖులు మరియు నిర్వాహకులు కొమ్ము రవిని శాలువాతో కప్పి ఘనంగా సత్కరించారు.రాష్ట్ర స్థాయి వేదికపై 'నా తెలంగాణ' కవితతో ప్రతిభ చాటి సత్కారం పొందిన కవి కొమ్ము రవిని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఆయన సేవలను, సామాజిక స్పృహతో కూడిన కవిత్వాన్ని అభినందిస్తూ హెచ్ఎం కొమ్మవరపు కృష్ణయ్య, విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, సాయి

కుమార్, రోహిణి, యాకస్వామి, ఉమా మహేశ్వరి, మాధవి, రిషిత తదితరులు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలుగు జ్యోతి దినపత్రిక వార్తకు స్పందించిన మిషన్ భగీరథ అధికారులు.

మహమ్మదాపూర్ గ్రామ శివారులో మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులు చేయించిన మిషన్ భగీరథ అధికారులు.
సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆదేశాలతో మిషన్ భగీరథ మెయిన్ పైపుకు మరమ్మత్తులు చేయించిన అధికారులు.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 13 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం, మాందాపూర్ గ్రామ శివారులో మిషన్ భగీరథ పైప్ లైన్ డామేజ్ కావడంతో గత వారం రోజులుగా ,11 గ్రామాలకు మిషన్ భగీరథ వాటర్ రావడం లేదన్న విషయాన్ని, డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ కమిషన్ మాజీ డైరెక్టర్, మరియు కొండాపూర్ మండలం సర్పంచులు, నాయకులు, సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్తారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వెంటనే స్పందించి సంబంధిత మిషన్ భగీరథ అధికారి శ్రీ జు తో, రఘువీర్ తో, డిప్యూటీ డిఏ సదానందం తో,మరియు( జి కే ఆర్ )కాంట్రాక్టర్ తో మాట్లాడి మిషన్ భగీరథ పైప్ లైన్ డ్యామేజ్ ని వెంటనే పునరుద్ధరించాలని మరమ్మత్తులు చేసి మిషన్ భగీరథ మంచినీళ్లు గ్రామాలకు విడుదల చేయాలని కోరినారు. తక్షణమే స్పందించి మిషన్ భగీరథ అధికారులు , సంబంధిత జీకేఆర్ కాంట్రాక్టర్ తో మాట్లాడి ఈరోజు పైప్ లైన్ వెల్డింగ్ రిపేర్ చేసినారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్పందించి అధికారుల చేత మిషన్ భగీరథ పైప్ లైన్ (వెల్డింగ్) మరమ్మత్తులు చేయించినందుకు కొండాపూర్ మండల, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# చింతకాని మండలం మాత్కేపల్లి లో ప్రభుత్వ భూమికి రెక్కలు!...

333 సర్వే నంబర్ లోని 10 కుంటల ప్రభుత్వ స్థలం ఆక్రమణ..
కుంట రూ. 20 వేలకు విక్రయించేందుకు ఓ
రాజకీయ నాయకుల యత్నం!....
సొసైటీ గోదాం నిర్మాణానికి తీర్మానం
చేసినా అడ్డుపడుతున్న అక్రమార్కులు...
పట్టించుకోని రెవెన్యూ, పంచాయతీ అధికారులు!....

మధిర సెప్టెంబర్ 13 తెలుగు జ్యోతి ప్రతినిధి;

ఖమ్మం జిల్లా చింతకాని మండలం మాత్కేపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండా పోతోంది. గ్రామంలోని 333 సర్వే నంబర్ పరిధిలో ఉన్న సుమారు 10 కుంటల విలువైన ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను పడింది. స్థానిక గ్రామ పంచాయతీ సెక్రటరీ, రెవెన్యూ అధికారుల కంటికి కనపడకుండా కొంతకాలంగా ఈ భూమిని అక్రమంగా అనుభవిస్తూ, ఏకంగా దానిని ఇతర వ్యక్తులకు విక్రయించేందుకు బేరసారాలు సాగిస్తున్నట్లు గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన నాయకులే భక్షకులుగా మారి, అక్రమ సంపాదనకు తెరలేపారు. ఈ 10 కుంటల భూమిని ఒక్కో కుంటకు రూ. 20,000 చొప్పున నిర్ణయించి, వేరే వ్యక్తులకు కట్టబెట్టేందుకు యత్నాలు ముమ్మరం చేశారు. ఈ విషయమై అధికారులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకపోవడం, పంచాయతీ యంత్రాంగం నిద్రమత్తులో ఉండటం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**సొసైటీ గోదాం నిర్మాణానికి అడ్డంకులు...**

గ్రామ రైతాంగ సంక్షేమం కోసం, పంట ధాన్యం మరియు ఎరువుల నిల్వ నిమిత్తం ఈ 333 సర్వే నంబర్‌లోని 10 కుంటల ప్రభుత్వ స్థలంలో "సొసైటీ గోదాం" నిర్మించాలని గ్రామ పెద్దలు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు కలిసి యోచించారు. ఈ మేరకు గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం కూడా చేసుకున్నారు. అయితే, ఈ స్థలాన్ని సొసైటీ గోదాం నిర్మాణానికి కేటాయిస్తే తమ స్వార్థానికి అడ్డు వస్తుందని భావించిన కొంతమంది స్వార్థపూరిత రాజకీయ నాయకులు, నిర్మాణ పనులను తీవ్రంగా అడ్డుకుంటున్నారు.సొసైటీ గోదాం కడితే గ్రామానికి, రైతులకు మేలు జరుగుతుందని తెలిసినప్పటికీ, కేవలం తమ వ్యక్తిగత లాభం కోసం రూ. లక్షల విలువైన ప్రభుత్వ భూమిని అమ్ముకోవడానికి ప్రయత్నించడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే ఉన్నతాధికారులు, రెవెన్యూ యంత్రాంగం స్పందించి మాత్కేపల్లిలోని 333 సర్వే నంబర్ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న నాయకులపై కఠిన చర్యలు తీసుకుని, గ్రామ పెద్దల తీర్మానం మేరకు వెంటనే ఆ స్థలంలో సొసైటీ గోదాం నిర్మాణాన్ని చేపట్టాలని మాత్కేపల్లి గ్రామ ప్రజాసంఘాలు, రైతులు కోరుతున్నారు.

## హర్ష కేతన్ ఫౌండేషన్ ఆవిర్భావం: ఈ నెల 16న మధిరలో ఘనంగా ప్రారంభోత్సవం...

**సమాజ సేవే లక్ష్యం.. నిరుపేదలకు అండగా హర్ష కేతన్ స్వచ్ఛంద సంస్థ...**

మధిర సెప్టెంబర్ 13 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

మధిర పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "హర్ష కేతన్ స్వచ్ఛంద సేవా ఫౌండేషన్" ప్రారంభోత్సవ వేడుకలు ఈ నెల 16వ తేదీన అత్యంత ఘనంగా జరగనున్నాయి. సమాజ సేవనే పరమావధిగా భావించి, పేద ప్రజలకు, నిరుపేద విద్యార్థులకు మరియు ఆపదలో ఉన్నవారికి నిరంతరం అండగా నిలవడమే ధ్యేయంగా ఈ ఫౌండేషన్‌ను స్థానికంగా నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఫౌండేషన్ నిర్వాహకులు కూరపాటి సురేష్ చమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా మధిర రూరల్ సీఐ/ఎస్సై విశ్వతేజ ని నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి, ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ఎస్సై విశ్వతేజ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావడానికి సంతోషంగా అంగీకరించారని కూరపాటి సురేష్ తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకలితో ఉన్న నిరుపేదలకు నిత్యం అన్నదానం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. నిరుపేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యావసరాల నిమిత్తం తగిన సహాయ సహకారాలు అందిస్తారు. సమాజంలో ఏ కష్టం వచ్చినా తక్షణమే స్పందించి అవసరంలో ఉన్నవారికి అండగా ఉంటామని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో జర్నలిస్ట్ తోటపల్లి నాగరాజుతో పాటు పలువురు స్థానిక ప్రముఖులు, సభ్యులు పాల్గొన్నారు. ఫౌండేషన్ సేవలు పొందగోరువారు లేదా వివరాల కోసం క్రింది నంబర్లలో సంప్రదించవచ్చు 9059133918 9493766918

## వైద్య సేవలతో ప్రజాదరణ పొందిన "నవ శకం" వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్‌కి రాయనపేటలో ఘన సన్మానం!....

బోనకల్లు సెప్టెంబర్ 13 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

సమాజ సేవలో భాగముగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ప్రజారోగ్యానికి విశేష కృషి చేస్తున్న "నవ శకం" స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ కి ఆదివారం బోనకల్లు మండలం, రాయనపేట గ్రామంలో స్థానిక మహిళలు అత్యంత ఘనంగా సన్మానం నిర్వహించారు.?75 ఉచిత వైద్య శిబిరాలు -- వేలాది మందికి లబ్ధినవ శకం సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 75కి పైగా ఉచిత వైద్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాల ద్వారా నిరుపేదలు, గ్రామీణ ప్రజలు, సీనియర్ సిటిజన్లు ఎందరో ఉచితంగా వైద్య పరీక్షలు, ఔషధాలు పొంది లబ్ధి పొందారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్న వారికి ఈ ఉచిత శిబిరాలు ఎంతో ఊరటనిచ్చాయి.?సన్మానం మరియు ప్రశంసలురాయనపేట గ్రామానికి విచ్చేసిన మేకల రమేష్ కి గ్రామ మహిళలు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిరంతరం ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తూ, 75 వైద్య శిబిరాల ద్వారా ఎంతో మంది ప్రాణాలను, ఆరోగ్యాన్ని కాపాడిన ఆయన సేవాతత్పరతను గ్రామ ప్రజలు, మహిళలు ఈ సందర్భంగా ముక్తకంఠంతో ప్రశంసించారు.

**ప్రజాసేవే నా ధ్యేయం -- మేకల రమేష్....**

ఈ సన్మాన కార్యక్రమం అనంతరం మేకల రమేష్ గారు మాట్లాడుతూ... "సమాజంలో ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందాలనే లక్ష్యంతోనే "నవ శకం" సంస్థను ప్రారంభించాం. ప్రజల నుంచి వస్తున్న ఆదరణ, మహిళల ఆశీస్సులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నాకు కొండంత బలాన్ని ఇస్తున్నాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి అనేక ఉచిత వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని తెలిపారు.?ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు మహిళలు, ప్రజాప్రతినిధులు, నవ శకం సేవా సంస్థ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చైనా విషయంలో కేంద్రం వ్యూహాత్మకంగా లొంగిపోతోంది

చైనా విషయంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల ద్వైపాక్షిక సమావేశం జరిగిన మరుసటి రోజే, కేంద్రంపై ప్రశ్నల వర్షం కురిపించింది. చైనా ముందు మోదీ సర్కార్ "వ్యూహాత్మకంగా లొంగిపోతోందని" కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. చైనా విషయంలో ప్రభుత్వ మాటలకు, చేతలకు ఏమాత్రం పొంతన లేదని ఆయన విమర్శించారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతలే ఇరు దేశాల మధ్య సత్సంబంధాలకు అత్యంత కీలకమని చైనా అధ్యక్షుడికి ప్రధాని మోదీ స్పష్టం చేసిన మరుసటి రోజే కాంగ్రెస్ ఈ విమర్శలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# సంగారెడ్డి పట్టణం బృందావన్ కాలనీలో రోడ్ల పరిస్థితి గుంతలమయం . రోడ్డుపై గుంతల్లో నీరు నిలిచిన దృశ్యాలు.

**మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన ప్రజలకు ఇబ్బందులు.**
**వినాయక చవితి పండుగ సందర్భంగా తక్షణమే మరమ్మత్తులు చేయించాలని బృందావన్ కాలనీలా ప్రజల ప్రజల విజ్ఞప్తి.**
**ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి రోడ్డు గుంతల మయంగా తయారైంది వెంటనే చేయించాలని కాలనీవాసుల డిమాండ్.**
**11వ వార్డు కౌన్సిలర్ పాన్న రాజేందర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్న కౌన్సిలర్ పాన్న రాజేందర్ రెడ్డి.**

తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి

రిపోర్టర్ కమిషనర్ తో ఫోన్లో వివరణ కోరదామంటే అందుబాటులోకి రాలేదు.సంగారెడ్డి పట్టణ పరిధిలో గుంతల మాయంగా ఉన్న రోడ్లకు తక్షణమే మరమ్మత్తులు చేయించాలని సంగారెడ్డి పట్టణ ప్రజల డిమాండ్.
తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 13 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి. సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణ న్యూస్, సంగారెడ్డి పట్టణం 11వ వార్డు బృందావన్ కాలనీలో రోడ్డు గుంతల మయంగా తయారై, రెండు రోజులుగా వర్షాలు కురవడంతో రోడ్డుపై గుంతలలో నీరు నిండిపోయింది, పాదాచారులు, వాహనదారులు, అటువైపు వెళ్తున్న ప్రజలు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గుంతల మయంగా అయిన రోడ్లను పునరుద్ధరించి (మరమ్మత్తులు) చేయించాలని తక్షణమే బాగు చేయాలని బృందావన్ కాలనీవాసులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మట్టి గణపతులను పూజించాలి

**కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (తెలుగు జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలనీ, వసంత నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉచితంగా ప్రజలకు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ చేతుల మీదగా వినాయక మట్టి విగ్రహాలను సర్దార్ పటేల్ నగర్, భగత్ సింగ్ నగర్, వసంత నగర్, మలేషియన్ టౌన్షిప్, గోపాల్ నగర్, విశ్వాంబరి షీలా పార్క్ కాలనీ నందు వినాయక మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ వినాయక భాద్రపద మాసంలో వినాయక చవితి సందర్భంగా ప్రతి వ్యక్తి ప్రతి పౌరుడు పర్యావరణాన్ని సంస్కృతిని కాపాడాలంటే మట్టి గణనాథుల్ని పూజించాలని తెలియజేశారు. అదేవిధంగా మట్టి గణనాథులను ఇంట్లోని స్వచ్ఛమైన నీటిలో నిమజ్జనం చేసి ఆ మట్టిని మొక్కలకు వేయటం ద్వారా గా పర్యావరణహితము, మొక్కలకు ఎరువు ఏర్పడుతుంది కాబట్టి పవిత్రంగా ఆ స్వామి ప్రతిమలను మంచినీటిలో నిమజ్జనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిలారి బాబు, మలేషియన్ టౌన్షిప్ అధ్యక్షులు కాకర్ల సురేష్ చౌదరి, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య,చావా శ్రీనివాసరావు ,కొదప రామారావు, కాజా నవీన్, చిలుకూరి గోవిందరాజు, రామ్ చౌదరి, లెక్చరర్ గా శ్రీనివాస్, నల్లమోతు ఫణి, శేషారావు, సురేష్, గంటా భీమేశ్వరరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయకుడే మన సంస్కృతికి ప్రతీక

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి**

అమీన్‌పూర్: సెప్టెంబర్ 13 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

పర్యావరణాన్ని పరిరక్షించడం
ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, భావితరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలంటే పర్యావరణహితమైన పద్ధతులను ఆచరించాలని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పిలుపునిచ్చారు.
అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని భారతనగర్ కాలనీలో స్థానికులతో కలిసి ఆయన మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు ప్రకృతికి మేలు చేసే విధానాలను అనుసరించాలని కోరారు.రసాయనాలతో కూడిన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, తద్వారా జలచరాలు, మూగజీవాలతో పాటు పర్యావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని తుమ్మల ఆందోళన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు పాటించిన సంప్రదాయాన్ని కొనసాగిస్తూ మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా భక్తితో పాటు ప్రకృతిని కూడా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.ప్రతి ఇంటిలో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించేలా ప్రజలు ముందుకు రావాలని, కాలనీవాసుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతుండటం అభినందనీయమని అన్నారు. చిన్న మార్పే అయినా సమాజంపై పెద్ద ప్రభావాన్ని చూపుతుందని, “మట్టి వినాయకుడు.. స్వచ్ఛమైన ప్రకృతి.. ఆరోగ్యకరమైన భవిష్యత్” అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంజీవరావుపేట్ గ్రామ సర్పంచిని పరామర్శించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే వీ,భూపాల్ రెడ్డి.

తెలుగు జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 13 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ మండలం, సంజీవరావుపేట్ గ్రామ సర్పంచ్ భూపాల్ ,వారి తండ్రి నరసయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే,వీ భూపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పినా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి. వారితోపాటు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పోచయ్య, భూమయ్య, ప్రశాంత్ సాగర్, తదితరులు ఉన్నారు.

## సంస్కరణ కార్యక్రమానికి హాజరైన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 13 సంగారెడ్డి జిల్లా రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ మండలం ,వెంకటాపూర్ గ్రామానికి చెందిన మలకొండ వారి అమ్మ నాన్నగారి సంస్కరణ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి. వారితోపాటు మాజీ సర్పంచ్ లు దొడ్ల సాయిలు ,రవీందర్ నాయక్ ,మాజీ ఎంపీటీసీ బక్క రామ్ నాయక్, నారాయణఖేడ్ మాజీ కౌన్సిలర్ ముజిమిల్, నారాయణఖేడ్ యువత బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్, నాయకులు కేశన్న, బూరుగుపల్లి సాయిలు, ప్రశాంత్, సాగర్, చింటూ తదితరులు ఉన్నారు.

## వినాయక చవితి పర్వదినం సందర్భంగా..

**సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి పూజా కార్యక్రమం నిర్వహించబడును.**

తెలుగు జ్యోతి దినపత్రిక 13 సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.




సంగారెడ్డి జిల్లా కేంద్రం, సంగారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వినాయక చవితి పూజా కార్యక్రమం నిర్వహించనున్నారు. తేదీ 14 బి09బి2026 న సమయం ఉదయం 9 .,00.గంటలకు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

**పూజా కార్యక్రమం కలదు.**

ఈ పూజా కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పాల్గొననున్నారు. కాబట్టి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తప్పక హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని విగ్నేశ్వరుని ఆశీర్వాదాలు తీసుకోవాలని,కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని, సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు మట్టి వినాయక విగ్రహం అందజేత.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 13 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా ,సంగారెడ్డి టౌన్ న్యూస్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను (బి ఆర్ ఎస్ వి )సంగారెడ్డి పట్టణ నాయకులు అఖిల్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను కలసి మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పి ఓ పి) విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణ హితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మట్టి విగ్రహాల వినియోగంతో నీటి కాలుష్యాన్ని నివారించడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రకృతి పరిరక్షణ కోసం, పర్యావరణ హిత పద్ధతులను ప్రజలు అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు (బి.ఆర్.ఎస్.వి) నాయకులు చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ,( బి ఆర్ ఎస్ వి) నాయకులు అఖిల్,ఎండి అసద్, అద్నాన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖో-ఖోలో శ్రీనిధి గ్లోబల్ స్కూల్ సత్తా!

**కుత్బుల్లాపూర్ జోనల్ స్థాయి అండర్-14 పోటీల్లో ద్వితీయ స్థానం**
**సుమారు 40 జట్ల మధ్య హోరాహోరీ పోరు.. విద్యార్థుల ప్రతిభకు అభినందనలు**

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 13

కుత్బుల్లాపూర్ జోనల్ స్థాయి అండర్-14 ఖో-ఖో పోటీల్లో శ్రీనిధి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. సుమారు 40 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించిన శ్రీనిధి గ్లోబల్ స్కూల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి సత్తా చాటింది.బాచుపల్లి సమీపంలోని సూర్య గ్లోబల్ స్కూల్ వేదికగా నిర్వహించిన ఈ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. ప్రతి మ్యాచ్‌లోనూ విద్యార్థులు సమన్వయం, వేగం, క్రమశిక్షణతో ఆడి ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చారు. చివరి వరకు పట్టుదలతో పోరాడి రన్నర్స్‌అప్‌గా నిలిచారు.విద్యార్థులు సాధించిన ఈ విజయంపై శ్రీనిధి గ్లోబల్ స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. పాఠశాల చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ కోమలాదేవి విజేత విద్యార్థులను అభినందించారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ శిక్షణ అందిస్తున్న కోచ్ శ్రీకాంత్‌ను ప్రత్యేకంగా అభినందించి, ఆయన మార్గదర్శకత్వాన్ని ప్రశంసించారు.కోచ్ శ్రీకాంత్ పర్యవేక్షణలో విద్యార్థులు క్రమశిక్షణతో, నిరంతర సాధనతో పోటీలకు సిద్ధమయ్యారని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థుల కృషి, జట్టు సమన్వయం, పట్టుదలే ఈ విజయానికి కారణమని తెలిపింది. విద్యార్థులతో పాటు కోచ్ శ్రీకాంత్‌ను ఉపాధ్యాయులు కూడా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని యాజమాన్యం ఆకాంక్షించింది.

## దక్షిణాఫ్రికాతో ఆర్థిక బంధంపై ఫోకస్

దిల్లీ వేదికగా 18వ బ్రిక్స్ సదస్సు జరిగిన వేళ, భారత ప్రధాని నరేంద్ర మోదీ పలువురు దేశాధినేతలతో వరుసగా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. కజకిస్థాన్ అధ్యక్షుడు కస్సిమ్- జొమార్ట్ టోకయేవ్, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా, ఉగాండా ఉపాధ్యక్షురాలు జెస్సికా అలుపో, బురుండి అధ్యక్షుడు ఎవరిస్టే న్డాయిషిమియేతో మోదీ భేటీ అయ్యారు. ఆ సమావేశాల్లో ఇరు దేశాల మధ్య సంబంధాలు, ఆర్థిక సహకారం, ప్రాంతీయ పరిణామాలు, గ్లోబల్ సౌత్‌కు సంబంధించిన అంశాలపై చర్చలు జరిగాయి.

**టోకయేవ్‌తో కీలక చర్చలు**

బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు దిల్లీ వచ్చిన కజకిస్థాన్ అధ్యక్షుడు టోకయేవ్‌తో మోదీ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. భారత్-కజకిస్థాన్ మధ్య సంబంధాలకు మూడు దశాబ్దాలకు పైగా చరిత్ర ఉంది. 1992లో కజకిస్థాన్ స్వాతంత్ర్యాన్ని గుర్తించిన తొలి దేశాల్లో భారత్ కూడా ఒకటి.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక



# రాందేవ్ బాబా జయంతి సందర్భంగా ఘనంగా 19వ పాదయాత్ర

**కొత్తూరు నుంచి శివరాంపల్లి వరకు భక్తుల కోలాహలం**
**నామస్మరణ, భక్తిగీతాలతో మార్మోగిన పాదయాత్ర**
**వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు**

**షాద్‌నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (తెలుగు జ్యోతి):**

రాందేవ్ బాబా జయంతిని పురస్కరించుకుని కొత్తూరు మార్వాడి సంఘం మాజీ అధ్యక్షుడు అరవింద్ మిర్ధా ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ పాదయాత్ర భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. కొత్తూరు నుంచి శివరాంపల్లి వరకు సాగిన ఈ పాదయాత్రలో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని రాందేవ్ బాబా నామస్మరణతో ముందుకు సాగారు. భక్తిగీతాలు, జైకారాలతో పాదయాత్ర మార్గమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ప్రతి ఏడాది రాందేవ్ బాబా జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న పాదయాత్రకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో 19వ పాదయాత్రకు కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కొత్తూరులో ప్రారంభమైన పాదయాత్ర శివరాంపల్లి వరకు ఉత్సాహంగా కొనసాగింది. మహిళలు, యువత, వృద్ధులు సైతం భక్తిశ్రద్ధలతో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు.

**నామస్మరణతో మార్మోగిన మార్గం**

పాదయాత్రలో పాల్గొన్న భక్తులు రాందేవ్ బాబాను స్మరిస్తూ నామస్మరణ చేస్తూ, భక్తిగీతాలు ఆలపిస్తూ ముందుకు సాగారు. పలుచోట్ల భక్తులు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. రాందేవ్ బాబా జైకారాలతో పాదయాత్ర మార్గం మార్మోగింది. భక్తుల ఉత్సాహంతో కొత్తూరు నుంచి శివరాంపల్లి వరకు పండుగ వాతావరణం నెలకొంది.

**భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

పాదయాత్రలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పాదయాత్ర మార్గంలో తాగునీరు, ఇతర అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచారు. భక్తులు క్రమశిక్షణతో పాదయాత్రలో పాల్గొంటూ తమ భక్తిని చాటుకున్నారు. పాదయాత్ర సజావుగా సాగేందుకు నిర్వాహకులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు**

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రాందేవ్ బాబా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఏడాది పాదయాత్రకు భక్తుల ఆదరణ మరింత పెరుగుతోందని తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడమే పాదయాత్ర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

రాందేవ్ బాబా భక్తులు ఏటా నిర్వహించే ఈ పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, భవిష్యత్‌లో కూడా మరింత ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

**భక్తుల సందడితో ప్రత్యేక ఆకర్షణగా పాదయాత్ర**

కొత్తూరు నుంచి ప్రారంభమైన పాదయాత్రలో భక్తుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాందేవ్ బాబా నామస్మరణ, భక్తిగీతాలు, జైకారాలతో భక్తులు ఉత్సాహంగా ముందుకు సాగారు. పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ భక్తి భావంతో నడుస్తూ రాందేవ్ బాబా ఆశీస్సులు పొందాలని ప్రార్థించారు. పెద్దలు, యువత, మహిళలు సమానంగా పాల్గొనడంతో పాదయాత్రకు మరింత శోభ చేకూరింది. కార్యక్రమంలో కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి, అరవింద్ మిర్ధా, నిర్మల్ దాధీచ్, సజ్జన్‌లాల్ సాంక్లా, మనోజ్ వైష్ణవ్, హీరాలాల్ శర్మ, నేమిచంద్ కచువా, సునీల్ గెహ్లోట్, దినేష్ శర్మ, కాలూరామ్ గోదారా, అశోక్ పటేల్, మూలారామ్, పవన్ శర్మ, చేతన్ శర్మ, భీమ్ కుమార్, శ్యామ్, భన్వర్‌లాల్ శర్మ, లక్ష్మీకాంత్, రాహుల్, సునీల్, సుజిత్, పంకజ్, శంకర్, బుధారామ్, రాంనివాస్ తదితర పాదయాత్ర నిర్వాహకులు, రాందేవ్ బాబా భక్తులు, స్థానిక నాయకులు, ప్రజలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలకు తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం..

**సాయికృపా, సాయి భగవాన్ కాలనీల్లో నూతన వినాయక షెడ్ల ప్రారంభం..**

**భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలని పిలుపు**

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 13: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్**

పటాన్‌చెరు నియోజకవర్గంలో వినాయక నవరాత్రి ఉత్సవాలకు భక్తిశ్రద్ధలతో శ్రీకారం చుట్టారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని సాయికృపా కాలనీ, సాయి భగవాన్ కాలనీలలో నూతనంగా నిర్మించిన వినాయక షెడ్లను ఆదివారం ఉదయం పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ప్రారంభించారు. తుమ్మల పాండురంగా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీలకు చెందిన ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నూతనంగా నిర్మించిన వినాయక షెడ్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలంతా ఐక్యంగా, భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, బోయిని బాలమణి బాలరాజు, కొల్లూరి మల్లేష్, నవనీత జగదీష్, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు: గంటా శివారెడ్డి

**విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలి**
**మహాదేవపురం డివిజన్ 277 సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంటా శివారెడ్డి**

**తెలుగు జ్యోతి న్యూస్ మహాదేవపురం : సెప్టెంబర్ 13**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలందరికీ, అలాగే రాష్ట్ర ప్రజలకు మహాదేవపురం డివిజన్ 277 సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంటా శివారెడ్డి హృదయపూర్వకంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరిపై తన కృపాకటాక్షాలను ప్రసరించాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గంటా శివారెడ్డి మాట్లాడుతూ, తొలి పూజకు ప్రసిద్ధి చెందిన శ్రీ వినాయకుడు భక్తులందరి జీవితాల్లోని విఘ్నాలను తొలగించి, వారికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. “కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలి. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలి” అని గంటా శివారెడ్డి పేర్కొన్నారు. వినాయకుడు జ్ఞానం, విజయం, శుభారంభానికి ప్రతీక అని ఆయన తెలిపారు. సమాజంలో శాంతి, సోదరభావం, ఐకమత్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు. వినాయక చవితి వంటి పండుగలు ప్రజల మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించి, ఐక్యతను చాటిచెబుతాయని పేర్కొన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని గంటా శివారెడ్డి ఆకాంక్షించారు. శ్రీ గణనాథుడి అనుగ్రహంతో ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజల జీవితాల్లో ఆనందం, శాంతి నెలకొనాలని కోరుకున్నారు.పండుగను భక్తిశ్రద్ధలతో పాటు సామాజిక బాధ్యతతో జరుపుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని కోరారు.“ విఘ్నాలను తొలగించే శ్రీ వినాయకుడి కృపాకటాక్షాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలి. ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి” అని మహాదేవపురం డివిజన్ 277 సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంటా శివారెడ్డి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలందరికీ, మహాదేవపురం డివిజన్ ప్రజలకు, రాష్ట్ర ప్రజలందరికీ గంటా శివారెడ్డి మరోసారి హృదయపూర్వక వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత.

**మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్**

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 13: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా జరుపుకోవాలని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ పిలుపునిచ్చారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని లక్ష్మీ సాయి మెడోస్, మధురానగర్ కాలనీలలో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనాలతో తయారయ్యే విగ్రహాల వల్ల జలవనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రకృతికి హాని కలగకుండా సంప్రదాయబద్ధంగా మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే నేటి నుంచే పర్యావరణహిత పండుగలకు శ్రీకారం చుట్టాలని నందారం నరసింహ గౌడ్ సూచించారు. మట్టి వినాయకుల పంపిణీకి కాలనీవాసుల నుంచి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నందారం సందీప్ గౌడ్, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి మా ఇల్లు వారి ఉచిత మట్టి గణపతులు పంపిణీ చేసిన బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి.

**సంగారెడ్డి ఐబి వద్ద వాసవి మా ఇల్లు వ్యవస్థాపకులు**
**తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల అందజేత.**

**తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 13 సంగారెడ్డి జిల్లా రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణం ఐబి వద్ద వినాయక చవితి సందర్భంగా వాసవి మా ఇల్లు సంస్థ వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో 5, 250. ఉచిత మట్టి గణపతులను భక్తులకు పంపిణీ చేసిన బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర సిద్ధాంతి.

## ‘ఏఐ’ని తగ్గిద్దాం.. టెక్ దిగ్గజాల సంచలన నిర్ణయం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పరస్పరం పోటీ పడే దిగ్గజ సంస్థల అధినేతలు ఒక కీలక అంశంపై అనూహ్యంగా ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అత్యాధునిక ూ× మోడళ్ల సామర్థ్యాలను పెంచే వేగాన్ని కొంతకాలం తగ్గించి, భద్రతా చర్యలకు మరింత సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆంథ్రోపిక్ సీఈవో డారియో అమోడై, ఓపెన్ఏఐ సీఈవో సామ్ ఆల్ట్మాన్, ఎక్స్ఏఐ అధినేత ఎలోన్ మస్క్ అభిప్రాయపడ్డారు. మితిమీరిన ఏఐ పురోగతిపై ఆందోళనలను వ్యక్తం చేస్తూ ఆంథ్రోపిక్ సీఈవో డారియో అమోడై తాజాగా సుదీర్ఘ పదాల వ్యాసాన్ని ప్రచురించారు. ఇందులో ఏఐ అభివృద్ధిని పూర్తిగా నిలిపివేయాలని కాకుండా, అత్యాధునిక మోడళ్ల సామర్థ్యాలు పెరుగుతున్న వేగాన్ని కొంత తగ్గించాలని ఆయన సూచించారు. అలా చేస్తే ఏఐ భద్రత, నియంత్రణ, ప్రమాదాల అంచనా వంటి అంశాలు సాంకేతిక పురోగతికి అనుగుణంగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. “ఏఐ మోడళ్ల సామర్థ్యాలను మెరుగుపరిచే వేగాన్ని మనం తగ్గించాలి. పురోగతి అయినా వేగంగానే ఉంటుంది. అయితే మనకు లభించే అదనపు సమయాన్ని తెలివిగా ఉపయోగించుకోవాలి” అనేది అమోడై ప్రధాన వాదన. ూ×ని పూర్తిగా ఆపడం వల్ల దాని ప్రయోజనాలను కోల్పోయే ప్రమాదం ఉందని, అదే సమయంలో ఎలాంటి నియంత్రణలు

# కరెంటు బిల్లులు తగ్గించుకోవాలంటే సోలార్ విద్యుత్ వాడటమే ఉత్తమం.

**సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి.**
**సంగారెడ్డి లో భారత్( ఈ వి సోలార్ లిమిటెడ్) బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా తూర్పు జగ్గారెడ్డి.**

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 13 సంగారెడ్డి జిల్లా టాప్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలో భారత్( ఇవి సోలార్ లిమిటెడ్ )కంపెనీ బ్రాంచ్ కార్యాలయం ప్రారంభమైంది. జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో సౌర విద్యుత్ వినియోగం ఎంతో అవసరమని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్ వ్యవస్థల వైపు దృష్టి సాదించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ అవసరాల కోసం సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారికి సబ్సిడీ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారత్ ఇవి సోలార్ లిమిటెడ్ ద్వారా గృహ అవసరాలకు అనుగుణంగా ఒక కిలో వాట్ నుంచి 10 కిలో వాట్ల వరకు వివిధ సామర్థ్యాలతో సోలార్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు ప్రసాద్, కళ్యాణ్ తెలిపారు. సబ్సిడీకి అర్హత ఉన్న వినియోగదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలో బ్రాంచ్ కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ప్రజలకు సోలార్ విద్యుత్ వ్యవస్థలపై అవగాహన, సలహాలు మరియు సేవలు అందుబాటులోకి వస్తాయని వారు తెలిపారు. కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్లు, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.కె,షఫీ ఆఫీస్, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు ఘన నివాళి

**ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం**
**ఎంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్**

తెలుగుజ్యోతి, మియాపూర్, సెప్టెంబర్ 13:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ వారోత్సవాల ప్రారంభ సభను ఎంసీపీఐ(యు) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మియాపూర్ ఓంకార్‌నగర్‌లో నిర్వహించారు. కామ్రేడ్ డి. రంగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు.

**భూమి, ఆత్మగౌరవం కోసం పోరాటం**

సభలో ఎంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి, భుక్తి, విముక్తితో పాటు మహిళలపై దాడులు, లెవీ గల్లాలకు వ్యతిరేకంగా, హక్కు పత్రాలు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం సాగిందన్నారు. ఈ పోరాటంలో సుమారు 4 వేల మంది అమరులయ్యారని, 3 వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని తెలిపారు.

**ప్రజా సమస్యలపై ఉద్యమాలు అవసరం**

పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంపిణీతో ప్రజల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం పెరిగిందన్నారు. ఆ పోరాట ఫలితాలను తెలంగాణ సమాజం ఇప్పటికీ అనుభవిస్తోందని పేర్కొన్నారు. నేటి పాలక పార్టీలు రాజకీయ అధికారం కోసం పోటీ పడుతున్నాయని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తున్నారని విమర్శించారు.

**వైద్యం, విద్య ఉచితంగా అందాలి**

వైద్యం, విద్య, కూడు, గూడు ప్రజలకు ఉచితంగా అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అనిల్ కుమార్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఉద్యమించినప్పుడే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరులకు నిజమైన నివాళి అర్పించినట్ల వుతుందని తెలిపారు. ఈ లక్ష్యంతో ఎంసీపీఐ(యు) ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శివర్గ సభ్యులు కె. సుకన్య, తాండ్ర కళావతి, కర్ర దానయ్య, సభ్యులు జి. శివాని, బి. విమల, జి. లలిత, మియాపూర్ డివిజన్ సభ్యులు బి. అరుణ, ఇషాక్, స్థానిక పార్టీ సభ్యులు అనిత, అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డెంటల్ క్లినిక్ ఖాళీ చేయించే ప్రయత్నంపై నిర్వాహకుల ఆందోళన

**విద్యుత్ మీటర్ తొలగింపు.. రాత్రివేళ క్లినిక్ సామగ్రి బయటకు**

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి , సెప్టెంబర్ 13:



2010 సంవత్సరం నుంచి ఓ ప్రాంగణంలో డెంటల్ క్లినిక్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. 2022 వరకు తమకు చెల్లుబాటు అయ్యే ఒప్పందం ఉందని, అనంతరం ఒప్పందం పునరుద్ధరణకు సంబంధించి యజమానితో చర్చలు జరుగుతున్న సమయంలో క్లినిక్ ఖాళీ చేయాలని నోటీసు ఇచ్చినట్లు పేర్కొన్నారు. దీనికి తాము సమాధానం ఇచ్చినప్పటికీ దాదాపు రెండేళ్ల పాటు యజమాని నుంచి ఎలాంటి తదుపరి చర్యలు లేకపోయాయని తెలిపారు. అనంతరం అద్దె విషయంలో వివాదం ఏర్పడటంతో క్లినిక్‌కు విద్యుత్ సరఫరాను అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయని నిర్వాహకులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులను ఆశ్రయించినప్పటికీ, ఆ తర్వాత తమ విద్యుత్ మీటర్ తొలగించబడిందన్నారు. అయితే మీటర్‌ను విద్యుత్ శాఖ అధికారులు తాము తొలగించలేదని చెప్పినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, తాము స్వచ్ఛందంగా క్లినిక్‌ను ఖాళీ చేయకముందే రాత్రి సమయంలో క్లినిక్‌లోని వస్తువులను బయటకు తీసి ఉంచినట్లు తమకు సమాచారం అందిందని నిర్వాహకులు తెలిపారు. క్లినిక్‌లో విలువైన డెంటల్ పరికరాలతో పాటు ముఖ్యమైన పత్రాలు, రోగులకు సంబంధించిన వైద్య, దంత రికార్డులు ఉన్నాయని చెప్పారు. రోగుల వ్యక్తిగత వైద్య సమాచారం, దంత రికార్డులు బయటకు వెళ్లకుండా వాటి గోప్యత, భద్రత కాపాడాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ పరికరాలు, పత్రాలు, రోగుల రికార్డులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని కోరారు. ఈ వివాదంపై ఇప్పటికే కోర్టును ఆశ్రయించామని నిర్వాహకులు తెలిపారు. కోర్టులో కేసు విచారణ కొనసాగుతున్న సమయంలో తమ స్వాధీనంలోని క్లినిక్‌లోని వస్తువులను బయటకు తరలించడం, క్లినిక్ నిర్వహణకు ఆటంకం కలిగించడం సరికాదని పేర్కొన్నారు. తమ ఆస్తులు, రోగుల రికార్డులు, చట్టబద్ధమైన హక్కులకు రక్షణ కల్పించాలని సంబంధిత అధికారులను కోరారు.

## శ్రీరాంనగర్‌లో చిన్నారులకు మట్టి వినాయకుల ను పంపిణీ చేసిన

**బలరాం యాదవ్**
**పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడితో బలరాం యాదవ్ సందేశం**

తెలుగు జ్యోతి, కొండాపూర్: శేరిలింగంపల్లి

నియోజకవర్గం కొండాపూర్ శ్రీరాంనగర్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలరాం యాదవ్ పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుడిని నిష్ఠగా తొమ్మిది రోజుల పాటు పూజించి, అనంతరం గంగాజలంలో నిమజ్జనం చేయడం మన సంప్రదాయమని తెలిపారు. ప్రస్తుతం చాలామంది మట్టి వినాయకులను పూజించడం మానేస్తున్నారని, పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని బలరాం యాదవ్ సూచించారు. పర్యావరణాన్ని కాపాడితేనే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించగలమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తన వంతు కృషిగా "పర్యావరణ హిత వినాయకుడు" కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు మట్టి వినాయక ప్రతిమలను బలరాం యాదవ్ అందజేశారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..

తెలుగుజ్యోతి, మియాపూర్ :

మియాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియ వెస్ట్ సిటీలో , ఆర్ బి ఆర్ కాంప్లెక్స్, వీడియాకాలని, ఆనంద నిలయం, ఎస్ ఆర్ ఎస్టేట్స్, ప్రగతి ఎన్క్లేవ్, దోవ కాలని, మాతృశ్రీనగర్ లలో ఘనంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. "పర్యావరణాన్ని పరిరక్షణ, మట్టి వినాయక ప్రతిమల పూజ అనే నినాదంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి దోనేపూడి రమాదేవి లు వారి మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, పర్యావరణహిత వినాయక చవితి వేడుకలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్-మక్త మహబూబ్‌పేట్ , మాతృశ్రీ నగర్ డివిజన్ ల పరిధిలోని వివిధ కాలనీ లలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి దోనేపూడి రమాదేవి, ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు , వెస్ట్ సిటీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సందీప్ రెడ్డి , గోవర్ధన్ , ప్రసాద్, మరియు వివిధ కాలని సభ్యులతో, వెంకట్రావు , రావిళ్ల శ్రీను, ఇతర స్థానిక నాయకులతో కలిసి కాలనీ వాసులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మరియు స్థానిక నాయకులు భాష, సురేందర్, పరమేశ్వర రావు, శ్రీనివాస్, ప్రసాద్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ప్రసాద్, దొప్ప లపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, రాజేష్, వరుణ్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), మూర్తి,పవన్, అభిజిత్, రాము, యశ్వంత్, నాని తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, యువత, మహిళలు, కాలనీ వాసులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అసెంబ్లీ గంట మోగితే.. రూ. కోట్లలోనే ఖర్చు!

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల్లో స్పీకర్ గంట మోగించగానే చర్చ మొదలవుతోంది. కానీ ఆ గంట మోగడం వెనుక ప్రతి గంటకు రూ. 15 నుంచి 20 లక్షల వరకు ఖర్చవుతుందని ఢిల్లీకి చెందిన స్వతంత్ర ఎన్జీవో సంస్థ పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ సేకరించిన గణాంకాలు చెబుతున్నాయి. ఎందుకంటే శాసనసభ నడవాలంటే తెరవెనుక పెద్ద సైన్యమే పనిచేస్తుంది. 250 మంది అసెంబ్లీ సచివాలయ సిబ్బంది, మార్షల్స్, 300 మంది పోలీసులు, శాసనసభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయడానికి వివిధ శాఖలకు చెందిన సుమారు 400 మంది సెక్షన్ ఆఫీసర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అసెంబ్లీకి వస్తారు. వారందరికీ ఓవర్ టైం అలవెన్స్, భోజనం, రవాణా ఖర్చు ప్రభుత్వానిదే. దీనికితోడు అసెంబ్లీ హాల్‌లో ఏసీలు, లైటింగ్, లైవ్ టెలికాస్ట్, వాటి నిర్వహణ సిబ్బంది, క్యాంటీన్, కాగితాల ముద్రణ ఖర్చులు అదనం. ఇవి కాకుండా సభ జరిగే రోజున ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి రోజువారీ భత్యం రూ. 2,000, ప్రయాణ భత్యం, హైదరాబాద్‌లో ఉచిత బంగ్లా, కారు, ఇద్దరు పీఏల జీతాలను ప్రభుత్వమే భరిస్తుంది. సభకు హాజరు కాకపోయినా జీతం వస్తుంది కానీ డైలీ అలవెన్స్ మాత్రం సభకు వస్తేనే లభిస్తుంది. ఇలా అన్నీ కలిపితే కేవలం ఒక రోజుపాటు (ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా లెక్కన) రాష్ట్ర శాసనసభ నిర్వహణకు దాదాపు రూ. కోటి నుంచి రూ.కోటిన్నర దాకా ఖర్చవుతుంది. గతంలో ఒక బ్రీఫింగ్ మీటింగ్‌కే రూ. 13.59 లక్షలు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గతేడాది రాష్ట్ర అసెంబ్లీ 149 గంటలపాటు జరిగిందని పీఆర్ఎస్ నివేదిక చెబుతోంది.

# బ్యాగు బ్రాండెడే - బియ్యమే రేషన్?

-మొదటిపేజీ తరువాయి

షాపుల్లో ఒకేసారి మూడు నెలల సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. దీంతో ఈ బియ్యం భారీ ఎత్తున పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. ఈ బియ్యాన్ని ప్రముఖ బ్రాండ్ల పేర్లతో కూడిన సంచుల్లో నింపి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి కమర్షియల్ రైస్ బ్రాండ్ల బస్తాల్లోకి రీప్యాకింగ్ చేసి బ్రాండెడ్ పేరుతో అధిక ధరకు విక్రయిస్తున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. దాదాపు రూ.2 లక్షల విలువ చేసే 56 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. హసన్‌పర్తి మండలంలోని మధుతండా పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన 152 బస్తాల రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ దాదాపుగా రూ.2.70 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**ప్రముఖ బ్రాండ్ల పేరిట విక్రయాలు**

కిలో బియ్యాన్ని రూ.10-15కు కొనుగోలు చేసి సింగిల్ పాలిష్ చేస్తున్నారు. ఆపై జైశ్రీరాం వంటి ప్రముఖ బ్రాండ్ల సంచుల్లో ప్యాకింగ్ చేస్తున్నారు. ఈ బియ్యాన్ని కిలో రూ.60-70 చొప్పున మార్కెట్‌లో అమ్ముతున్నారు.

**పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్కడ**

రేషన్ బియ్యం అనేక రకాల అక్రమ మార్గాల్లో తరలిపోతున్నప్పటికీ జిల్లా స్థాయి పౌర సరఫరాల శాఖలో పని చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రీసైక్లింగ్ చేయడం వంటి వ్యవహారాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాల్సిన అధికారులు వాటిపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలున్నాయి. టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులతో వెలుగు చూస్తున్న అక్రమాల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం పనితీరుపై ఉన్నతాధికారులు సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**రేషన్ ద్వారా పంపిణీ**

ప్రభుత్వం మిల్లర్ల నుంచి సన్నధాన్యాన్ని (రా రైస్?) తీసుకుని

పేద ప్రజలకు రేషన్? కింద పంపిణీ చేస్తోంది. అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారునికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తోంది. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినకుండా పక్కదారి పట్టిస్తున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ సన్నబియ్యం దందాను రైస్? మిల్లర్లు గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్న ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి.

ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని రైస్ మిల్లర్లు ఈ సన్నధాన్యంలో అక్రమాలకు తెరలేపారు. ప్రభుత్వం దగ్గర నాణ్యమైన ధాన్యాన్ని తీసుకుని బియ్యంగా మార్చి ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ కంపెనీలకు, విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. వాటిని అధిక ధరలు వస్తుండటంతో ఆ నగదును సొమ్ము చేసుకుంటున్నారు.

**ఫోర్టిఫైడ్ బియ్యం అంటే?**

ఫోర్టిఫైడ్ రైస్ అనేవి ప్రత్యేకంగా తయారు చేస్తారు. ముఖ్యంగా పోషకాహార లోపాన్ని భర్తీ చేసేందుకు ఉద్దేశించినవి. వీటిని ప్రత్యేక పద్ధతిలో తయారు చేస్తారు. ముందుగా సాధారణ బియ్యం, నూకలు పిండిగా మారుస్తారు. ఇందులో ఐరన్, పోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 వంటి పోషకాలను ఈ పిండిలో కలుపుతారు. ఆ తర్వాత ఇందులో తగినన్ని నీళ్లు కలిపి ముద్దగా చేస్తారు. అనంతరం యంత్రాల ద్వారా ఈ పిండిని మరలా బియ్యంగా మారుస్తారు. ఇలా తయారు చేసిన బియ్యాన్ని ఫోర్టిఫైడ్ రైస్?గా వర్గిస్తారు. 100 కేజీల సాధారణ బియ్యంలో ఒక కేజీ ఫోర్టిఫైడ్? రైస్?ను మిక్స్ చేయడంతో అవి తినే వారికి పోషక విలువలు సమృద్ధిగా అందుతాయి.

## ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్‌న్యూస్

# ఈ వారంలోనే మంజూరు పత్రాలు

హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లలోని ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని హౌసింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఇళ్లు ఇప్పిస్తామని చెప్పే మధ్యవర్తుల మాటలు నమ్మి డబ్బులు ఇవ్వద్దని గౌతమ్ సూచించారు. లాటరీలో ఎంపికైన 7,340 మందిలో 6,643 క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని, ఇప్పటి వరకు 5,521 మందిని అర్హులుగా తేల్చినట్లు తెలిపారు. ఈ వారంలో మిగతా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి కేటాయింపు పత్రాలు ఇవ్వనున్నట్లు గౌతమ్ వెల్లడించారు. లక్కీడ్రాలో ఎంపికైన అభ్యర్థులు తమకు ఇల్లు కేటాయిస్తారో లేదా అనే ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.

**మధ్యవర్తుల మాయమాటలు నమ్మవద్దు**

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పూర్తి పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతోందని వీపీ గౌతమ్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను ఆసరాగా చేసుకుని కొందరు మధ్యవర్తులు మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు, డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. గృహాల కేటాయింపు ప్రక్రియలో మధ్యవర్తులు లేదా ఇతర వ్యక్తులకు ఎలాంటి పాత్ర లేదన్నారు. లబ్ధిదారులు ఎవరికీ లంచం, కమీషన్ లేదా ఇతర రూపంలో డబ్బులు చెల్లించవద్దని సూచించారు. గృహానికి సంబంధించిన మొదటి విడత మొత్తాన్ని చెల్లించాల్సిన అధికారిక బ్యాంకు ఖాతా వివరాలు, చెల్లించాల్సిన మొత్తం, చెల్లింపు గడువు ఇతర సూచనలను కేటాయింపు పత్రంతోపాటే అధికారికంగా తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు.

**ఎవరైనా డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయండి**

గృహాలు మంజూరు చేయిస్తామని ఎవరైనా డబ్బులు అడిగినా లేదా అనధికారిక ఖాతాలకు చెల్లించాలని కోరినా వెంటనే తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులకు లేదా పోలీసులకు

సమాచారం అందించాలని హౌసింగ్ బోర్డు వీవీ గౌతమ్ సూచించారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారులు గృహాల కేటాయింపు, క్షేత్రస్థాయి పరిశీలన, కేటాయింపు పత్రాలు, మొదటి విడత చెల్లింపు తదితర అధికారిక సమాచారం కోసం తెలంగాణ హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ tghb.telangana.gov.in? ను సందర్శించవచ్చని, లేదా కాల్ సెంటర్ నంబరు 040-24603572ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారికంగా జారీ చేసే ప్రకటనలు, కేటాయింపు పత్రాలు సంబంధిత అధికారుల సూచనలను మాత్రమే నమ్మాలని ఆయన లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.

**ఇళ్ల పథకానికి ఎంపిక కాని వారికి డిపాజిట్ చెల్లింపు**

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ.10 వేల మొత్తాన్ని హౌసింగ్ బోర్డు వారి ఖాతాలో వేయనుందని బోర్డు వర్గాలు తెలిపాయి. ఇళ్లకు అప్లై చేసే సమయంలో ఒక్కో దరఖాస్తుదారుడు రూ.10 వేలు ధరావతుగా చెల్లించిన విషయం తెలిసిందే. రెవెన్యూ, రవాణా, జీహెచ్ఎంసీ తదితర శాఖల నుంచి తెప్పించుకున్న రిపోర్టుల ఆధారంగా హౌసింగ్ బోర్డు 360 డిగ్రీల ఎంక్వైరీ పేరిట వడపోసి తొలి విడతలోనే చాలా మందిని ఈ పథకానికి అనర్హులుగా తేల్చింది. 16 నియోజకవర్గాలకు మొత్తం 60,720 దరఖాస్తులు రాగా వాటిని పరిశీలించి సుమారు 40 వేల మందిని అనర్హులుగా తేల్చినట్లు తెలిసింది. ఇప్పుడు వీరందరికీ డబ్బులను తిరిగి తమ ఖాతాల్లో జమ చేయనుంది.

## పోలీస్? కస్టడీకి ఆర్మీ ఆయుధాల చోరీ కేసు నిందితుడు

# పూర్తి నెట్‌వర్క్‌పై ఆరా తీయనున్న పోలీసులు

సికింద్రాబాద్ బొల్లారం కంటోన్మెంట్‌లోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆర్మీ ఆయుధాల చోరీ కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం వెలుగుచూసిన వెంటనే అప్రమత్తమైన ఆర్మీ, పోలీసులు, నిఘా వర్గాలు రంగంలోకి దిగాయి. ఎట్టకేలకు చోరీకి గురైన 10 రోజుల అనంతరం ఆయుధాలను ఇటీవల స్వాధీనం చేసుకోవడంతోపాటు నిందితుడిని కూడా అరెస్ట్ చేశారు. ఈ కేసును మరింత లోతుగా విచారించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

**15వ తేదీ నుంచి పోలీస్ కస్టడీ**

ఇందులో భాగంగా ఆయుధాల కేసు ప్రధాన సూత్రధారిగా ఉన్న నిందితుడు మల్లేశ్?ను సికింద్రాబాద్? కోర్టులో హాజరుపరిచారు. కోర్టు నిందితుడికి 7 రోజులపాటు పోలీస్? కస్టడీకి అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. కోర్టు ఆదేశాలతో ఈనెల 15వ తేదీ నుంచి వారం రోజులపాటు నిందితుడిని పోలీసులు విచారించనున్నారు.

**అసలు కుట్రదారులెవరు :**

పటిష్ఠ భద్రత ఉన్న ప్రాంతం నుంచి ఏకంగా ఆర్మీ

ఆయుధాలనే చోరీ చేయడంపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేయనున్నారు. ఈ ఘటన వెనుక ఉన్న అసలు కుట్రదారులు ఎవరు? దీని వెనుక ఉన్న ముఠా నెట్?వర్క్? ఏంటి? ఆయుధాలను ఎవరికి ఇవ్వాలనుకున్నారు? వంటి వివరాలను రాబట్టనున్నారు. కేవలం ఒకే కోణంలో కాకుండా, కేసులోని అనుమానితులనూ నిందితుడు మల్లేశ్‌తో ముఖాముఖి కూర్చోబెట్టి ఉమ్మడిగా విచారించాలని పోలీసులు ప్లాన్ చేస్తున్నారు. నిందితుల వాంగ్మూలాల్లోని తేడాలను బట్టబయలు చేస్తూ అసలు నిజాలను తెలుసుకొనేందుకు పక్కా ప్రణాళికతో వ్యవహరించనున్నారు.

**లోపలి వ్యక్తుల హస్తం ఉందా?**

అత్యంత భద్రత కలిగిన ప్రాంతం నుంచి ఆర్మీ ఆయుధాలను బయటకు తీసుకురావడం వెనుక లోపలి వ్యక్తుల హస్తం ఉందా? చోరీ వెనుక మొత్తం ఎంతమంది ఉన్నారనే వివరాలను పోలీసులు తమ దర్యాప్తులో భాగంగా నిగ్గు తేల్చనున్నారు. నిందితుడు మల్లేశ్? నుంచి లభించే ఆధారాల ఆధారంగా లోతైన దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించారు.

ఈ మొత్తం దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అన్ని వివరాలను ఎన్?ఐఏ సహా ఇతర దర్యాప్తు సంస్థలకు అందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే పోలీస్? కస్టడీలో భాగంగా మరిన్ని కీలక వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం

-మొదటిపేజీ తరువాయి

రోశయ్య గుర్తించారని పేర్కొన్నారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పారని, ఆవేశానికి ఆలోచన తోడయితే భవిష్యత్ ఉంటుందని రోశయ్య సలహా ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ దూషించరని కొనియాడారు. రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయించామని, హైదరాబాద్‌తోనే తన అనుబంధం ముడిపడి ఉందని రోశయ్య చెప్పేవారని సీఎం వెల్లడించారు.

ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చామని అన్నారు. ఆర్థికలావాదేవీల్లో సలహాల కోసం ఆర్యవైశ్యులనే అడుగుతారని, సీఎంలు ఎంతమంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉన్నారని, రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని కొనియాడారు. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలమని సూచించారు. ఆర్యవైశ్యుల బిడ్డ గాంధీ అంటే ప్రపంచంలో తెలియనివారు లేరని, ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రాణత్యాగం పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుడేనని గుర్తు చేశారు.

"ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు. కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చాం. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా. ఆర్యవైశ్యుల సమస్యలు నేను పరిష్కరిస్తాను. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారు. పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారు"

## రేవంతన్న మాస్ లీడర్

మంత్రివర్గం నుంచి బర్తరఫ్ తర్వాత, వరంగల్‌లో తొలిసారి కొండా సురేఖ, కొండా మురళి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్?రెడ్డి లాంటి మాస్ లీడర్ కాంగ్రెస్‌కు అవసరమని చెప్పిన మట్నదటి వ్యక్తిని తానేనని కొండా సురేఖ తెలిపారు. రేవంత్‌రెడ్డి రైతుల కోసం పాదయాత్ర చేశారని, అదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, తనకు మంత్రి పదవి వచ్చిందన్నారు. ఎలాంటి తప్పులు చేయకుండా మంత్రి బాధ్యతలు నిర్వర్తించానన్నారు.

**అల్లర్లు చేద్దామంటే పద్దన్నాను**

మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధ లేదని, కానీ అకారణంగా పదవి నుంచి తొలగించారని బాధ ఉందని కొండా సురేఖ అన్నారు. మంత్రి పదవి నుంచి తొలగించిన అనంతరం అల్లర్లు చేయాలని కొందరు ఫోన్? చేశారని కొండా సురేఖ వెల్లడించారు. కానీ తాను వారిని వారించానని వివరించారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కార్యకర్తలకు చెప్పానని, అండగా ఉన్నందుకు వారికి ధన్యవాదాలని చెప్పారు.

**మళ్లీ మంత్రిపదవి**

పదవులు ఇవాళ ఉంటాయి, రేపు పోతాయన్న సురేఖ, ప్రజల్లో చిరస్థాయిగా ఉండటమే తమ లక్ష్యమన్నారు. ప్రస్తుతం అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోబోమని, ప్రజల్లోనే ఉంటామని, మున్సిపల్ ఎన్నికల్లో అన్నీ సీట్లు గెలుస్తామని సురేఖ స్పష్టం చేశారు. ఎవరు ఎంత ప్రయత్నం చేసినా వరంగల్? ఈస్ట్? నుంచి తనకే టికెట్? వస్తుందని కొండా సురేఖ ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ ప్రభుత్వంలోకి వస్తామని, తాను మరోసారి మంత్రి పదవి చేపడతానన్నారు. 'రేవంతన్న లాంటి మాస్ లీడర్ కాంగ్రెస్‌కు అవసరమని చెప్పిన మట్నదటి వ్యక్తిని నేను. అదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, నాకు మంత్రి పదవి వచ్చింది. ఎలాంటి తప్పులు చేయకుండా మంత్రి బాధ్యతలు నిర్వర్తించాను. పదవి నుంచి తొలగించినందుకు బాధ లేదు, కానీ అకారణంగా పదవి నుంచి తొలగించారనే బాధ ఉంది' తాము నమ్మిన రాజశేఖర్‌రెడ్డి కోసం గతంలో మంత్రి పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. గతంలో కొంతమంది తమకు టికెట్ రాకుండా చేశారని, అప్పుడు కాంగ్రెస్‌లో టికెట్ రాకపోతే, కేసీఆర్ పిలిచి వరంగల్ ఈస్ట్ టికెట్ ఇచ్చారని తెలిపారు. అప్పట్లో కేసీఆర్? తమకు అవకాశం ఇచ్చినందుకు నాడు మంత్రిగా ఉన్న వ్యక్తిని ఓడించామన్నారు. నాడు వరంగల్ ఈస్ట్‌లో తాము గెలిచినందునే ప్రజలు ప్రశాంత జీవితం గడిపారని, కొండా మురళి ఉన్నారనే ధైర్యంతో వరంగల్ ఈస్ట్ ప్రజలు ఉండేవారన్నారు. అక్కడ నుంచి పరకాల వస్తే ప్రజలు ఆదరించారన్నారు.

## భారతీయ భాషలు దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు

-మొదటిపేజీ తరువాయి

సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. భాషలు ప్రజలను అనుసంధానిస్తూ పరస్పర అవగాహన, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, భాషా వైవిధ్యాన్ని గౌరవించడం ద్వారా జాతీయ సమైక్యత మరింత బలోపేతం అవుతుందని గవర్నర్ ఆకాంక్షించారు.

## జాగ్రత్త! ఎల్ఈడీ లైట్లు మీ కళ్లను ఇలా దెబ్బతీస్తున్నాయి!

చీకటి పడగానే కొన్ని ఆటో రిక్షాలు, లారీలపై ఉండే ఎల్ఈడీ లైట్లు మిరుమిట్లు గొలిపే కాంతి కనిపిస్తుంది. ఈ వాహనాలు ముందు, వెనుక రెండు వైపులా ప్రకాశవంతంగా మెరుస్తాయి. వాటి వెనుక ప్రయాణించే వాహనదారులకు ఈ తీవ్రమైన కాంతి వల్ల దృష్టికి ఇబ్బంది కలిగి అనేక సమస్యలు ఎదురవుతాయి. వాస్తవానికి ఇలాంటి లైటింగ్ ప్రదర్శనలు చట్టవిరుద్ధం. అలంకరణ కోసం వాహనాలపై అమర్చిన ఎల్?ఈడీ లైట్ల నుంచి వెలువడే కాంతి ఇతర వాహనదారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఈ ఎల్?ఈడీ లైట్లు అమర్చిన వాహనం వెనుక ప్రయాణించడానికి ఎవరూ సాహసించకపోవడమే. దాని వల్ల కలిగే అసౌకర్యం ఎంత తీవ్రమైనదో తెలియజేస్తుంది. ఈ లైట్ల వల్ల కంటికి సంబంధించిన అనేక సమస్యలు తలెత్తవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీలిరంగు లైట్లు సాధారణంగా అంబులెన్స్‌లపై, అలాగే పోలీస్ కార్లు, ఫైర్ ట్రక్కుల వంటి అత్యవసర వాహనాలపై కనిపిస్తాయి. అయితే ఇప్పుడు వాటిని హైదరాబాద్? రోడ్లపై తిరిగే ఆటో రిక్షాలు, లారీలు, కార్లపై కూడా అమర్చుతున్నారు. ఈ ఎల్?ఈడీల నుంచి వెలువడే నీలిరంగు కాంతి తాత్కాలికంగా దృష్టిని దెబ్బతీస్తుంది. ఈ సమస్యను బ్లైండింగ్ గ్లేర్? లేదా డిజేబిలిటీ గ్లేర్ అని పిలుస్తారు. ఈ ఎల్ఈడీ కాంతి కంటిపై పడినప్పుడు, కనుపాప సంకోచిస్తుంది. దీనివల్ల దృష్టి స్పష్టత అకస్మాత్తుగా తగ్గిపోతుంది. కొన్ని క్షణాల పాటు దృష్టి మసకబారుతుంది. ఇది ప్రధాన రహదారులపై లేదా రద్దీగా ఉండే ట్రాఫిక్‌లో జరిగితే, ప్రమాదాలకు దారితీయవచ్చు. దృష్టి నరాలపై పడి ఒత్తిడి అలసట, తలనొప్పికి కారణమవుతుంది. మైగ్రేన్‌ల వంటి సమస్యలను మరింత తీవ్రతరం చేయగలదు.

మెలటోనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది

నీలి కాంతి దాని నిర్దిష్ట తరంగదైర్ఘ్య లక్షణాల కారణంగా గాలిలో మరింత తీవ్రంగా చెదరుతుంది. ఇది కనుగుడ్డు లోపల కూడా ఇలాంటి ప్రభావాన్నే చూపుతుంది. ముందున్న దృశ్యాన్ని అస్పష్టం చేసి, వస్తువులు మసకగా లేదా మేఘావృతంగా కనిపించేలా చేస్తుంది. నీలి కాంతికి తరచుగా గురికావడం నిద్రకు కారణమయ్యే హార్మోన్ అయిన మెలటోనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది. ఇది మానసిక ఒత్తిడి, అలసట, కంటి చికాకుకు దారితీయవచ్చు.

# యూత్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ప్రణమ్ దేవరాజ్ 'శ్రీరస్తు'.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు షురూ!

నటుడు ప్రణమ్ దేవరాజ్ కథానాయకుడిగా, టాలెంటెడ్ బ్యూటీ సంజనా ఆనంద్ హీరోయిన్‌గా నటిస్తోన్న తాజా చిత్రం 'శ్రీరస్తు'. హరి క్రియేషన్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా శంకర్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. పెండ్లిమడుగు హరి కృష్ణ గౌడ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో ఏకకాలంలో ద్విభాషా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కుటుంబ విలువలకు పెద్దపీట వేస్తూనే, సరికొత్త యూత్ ఫుల్ కామెడీ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని మలుస్తున్నారు. ముఖ్యంగా హీరో హీరోయిన్ల మధ్య సాగే క్యూట్ లవ్ స్టోరీ, వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకే ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. అన్ని వర్గాల ప్రేక్షకులను, ముఖ్యంగా యువతను ఈ సినిమా కచ్చితంగా ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో మరో ప్రత్యేక ఆకర్షణగా కన్నడ స్టార్ హీరో ప్రజ్వల్ దేవరాజ్ కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. వీరితో పాటు సుమన్, దేవి ప్రసాద్, ఆమని, చైత్ర రాయ్, ప్రసాద్ బెహ్రా, రవి ప్రకాష్, రవి శివ తేజ వంటి అనుభవజ్ఞులైన ప్రముఖ నటీనటులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, ఈ సినిమాకు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర అద్భుతమైన బాణీలు సమకూరుస్తున్నారు. బాల సరస్వతి సినిమాటోగ్రఫీ, శ్రీ వర్కల ఎడిటింగ్, కృష్ణ మాయ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలు సినిమా స్థాయిని మరింత పెంచుతున్నాయి. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ అల్లరితో కూడిన కుటుంబ కథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# ధ్రువ్ విక్రమ్ కొత్త సినిమా 'జాకీ'.. అదరగొట్టే ఫస్ట్ లుక్‌తో ఎంట్రీ!

ప్రముఖ నటుడు చియాన్ విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్ కథానాయకుడిగా ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ రాబోతోంది. టాలీవుడ్‌లో అగ్ర నిర్మాణ సంస్థగా కొనసాగుతున్న మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'జాకీ' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ, చిత్ర బృందం అధికారికంగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ధ్రువ్ విక్రమ్ సరికొత్త హెయిర్‌స్టైల్‌తో, స్టైలిష్ బ్రౌన్ దుస్తుల్లో ఎంతో పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నాడు. దూకుడైన హావభావాలతో, ముందుకు చాచిన పిడికిలితో ఉన్న అతని లుక్ ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్‌ను గమనిస్తే, వాస్తవికతకు దగ్గరగా ఉండే గ్రిట్టీ యాక్షన్‌కు కామిక్ బుక్ తరహా స్టైల్‌ను జోడించినట్టు తెలుస్తోంది. పోస్టర్‌పై "నో రీటేక్స్ అలౌడ్" అనే ట్యాగ్‌లైన్ ఇవ్వడం సినిమా కాన్సెప్ట్‌పై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. టాలీవుడ్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్, తమిళ చిత్ర పరిశ్రమలో నిర్మిస్తున్న నాలుగో ప్రాజెక్ట్ ఇది. ఈ చిత్రానికి కరణ్ అరవింద్ కుమార్ దర్శకత్వం వహిస్తుండగా, విలక్షణ సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఫస్ట్ లుక్‌ను బట్టి చూస్తే, 'జాకీ' ఒక స్టైలిష్, మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను అలరించనుందని స్పష్టమవుతోంది. ఈ ప్రకటనతో ధ్రువ్ విక్రమ్ అభిమానులు, సినీ ప్రియులలో ఉత్సాహం నెలకొంది.

# ఏడుగురు మహిళల విభిన్న ప్రయాణం.. ఆకట్టుకుంటున్న 'హ్యాపీ జర్నీ' ట్రైలర్!

భిన్నమైన మనస్తత్వాలు కలిగిన కొంతమంది మహిళలు ఒకే ట్రిప్‌కు వెళ్తే ఎలాంటి సరదా సంఘటనలు, ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటాయనే విభిన్న కథాంశంతో వస్తున్న తాజా చిత్రం 'హ్యాపీ జర్నీ'. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలయ్యి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. టాలీవుడ్ సీనియర్ నటి అన్నపూర్ణ, ఆమని, ప్రముఖ యాంకర్ జాన్సీలతో పాటు వంశీ, పాయల్ రాధాకృష్ణ, సునయన, రవి శివతేజ, జినీష అలిశెట్టి, రూప శ్రీనివాస్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వివిధ తరాలకు చెందిన ఏడుగురు మహిళలు యూరప్ ట్రిప్ నేపథ్యంలో సాగే ప్రయాణమే ఈ సినిమా ప్రధాన కథాంశం. మొదట్లో భిన్నమైన అభిప్రాయాల కారణంగా వారి మధ్య జరిగే చిన్న చిన్న గొడవలు, సరదా సంభాషణలు, ఆ తర్వాత ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ప్రయాణాన్ని ఎలా సాగించారనే భావోద్వేగపూరిత అంశాలతో ట్రైలర్‌ను చాలా ఆసక్తికరంగా కట్ చేశారు. అభీరామ్ నాయుడు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని గుట్ట ప్రొడక్షన్స్, కమలాకర్ ఫిలిం కార్పొరేషన్ పతాకాలపై గుట్ట బాలాజీ, గుండాల కౌశిక్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి యువ సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర బాణీలు అందిస్తుండగా, మణికంఠ సుబ్రమణియన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. మంచి వినోదం, సెంటిమెంట్ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన ఈ 'హ్యాపీ జర్నీ' చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'ఇరుముడి' సక్సెస్: రవితేజను స్వయంగా అభినందించిన చిరంజీవి, రామ్ చరణ్

మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' చిత్రం ఘన విజయం సాధించిన సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా కలిసి అభినందించారు. రవితేజ, దర్శకుడు శివ నిర్వాణతో పాటు ఇతర యూనిట్ సభ్యులతో వారు సమావేశమై సినిమా విజయం పట్ల తమ సంతోషాన్ని పంచుకున్నారు. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇటీవల విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో చిరంజీవి, రామ్ చరణ్ స్వయంగా చిత్ర యూనిట్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వాస్తవానికి, సినిమా విడుదలైనప్పుడే చిరంజీవి సోషల్ మీడియా వేదికగా 'ఇరుముడి' బృందాన్ని ప్రశంసించిన విషయం తెలిసిందే. ఇప్పుడు నేరుగా కలవడం ఇండస్ట్రీలో సానుకూల వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది. ఇటీవల చిరంజీవి సోషల్ మీడియాలో స్పందిస్తూ, "ప్రియమైన తమ్ముడు రవితేజ 'త్రినాథ్' పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయి సినిమాను తన భుజాలపై మోశాడు" అని కొనియాడారు. దర్శకుడు శివ నిర్వాణ కథను ఎంతో భావోద్వేగభరితంగా, లోతుగా తెరకెక్కించారని ప్రశంసించారు. చిత్రంలో ముఖ్య పాత్ర పోషించిన చిన్నారి నక్షత్రకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు.

# తెలుగువారిని కట్టిపడేసేలా 'పిఠాపురంలో.. అలా మొదలైంది'.. సెప్టెంబర్ 18న గ్రాండ్ రిలీజ్!

కుటుంబ బంధాలు, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే అనురాగం, నేటి తరానికి సరిపోయే సరికొత్త కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'పిఠాపురంలో... అలా మొదలైంది'. ప్రముఖ దర్శకుడు మహేష్ చంద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమా సెప్టెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి హైదరాబాద్‌లో చిత్ర యూనిట్ అత్యంత వైభవంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ప్రముఖ నటుడు సుమన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ చిత్ర టీజర్‌ను ఆవిష్కరించారు.కొత్త సినిమాలు చూడండి ఈ వేదికలో టాలీవుడ్ ప్రముఖులు మాట్లాడుతూ సినిమా విజయంపై తమ నమ్మకాన్ని వ్యక్తం చేశారు. నటకిరీటి డా. రాజేంద్రప్రసాద్ తన సుదీర్ఘ సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఈ సినిమాపై ప్రశంసల జల్లు కురిపించారు. ప్రపంచంలోని తెలుగువారందరూ కనెక్ట్ అయ్యే అద్భుతమైన కంటెంట్ ఈ చిత్రంలో ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి ఇంట్లో జరిగే కథే ఇదని, క్లైమాక్స్ సన్నివేశాలు చూసి ఆర్టిస్టులు కూడా కన్నీళ్లు పెట్టుకున్నారంటే ఇందులో ఎంతటి బలమైన ఎమోషన్ ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. కుటుంబ సమేతంగా థియేటర్లకు వెళ్లి ఈ చిత్రాన్ని ఆదరించాలని ఆయన ప్రేక్షకులను కోరారు. దర్శకుడు చంద్ర మహేష్ మాట్లాడుతూ, తాను ఈ సినిమాకు మనసుతో పాటు ప్రాణం పెట్టి పని చేశానని, ఇప్పటివరకు తాను చేసిన చిత్రాలన్నింటికంటే ఇది ఒక భిన్నమైన స్థాయిలో ఉంటుందని చెప్పారు. నిర్మాతలలో ఒకరైన ఆకుల సురేష్ మాట్లాడుతూ, తన ఊరిలో చూసిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ కథను రాసుకున్నానని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ చిత్రం కచ్చితంగా అలరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్, చదలవాడ శ్రీనివాసరావు, ప్రసన్న కుమార్, బివిఎస్ రవి, వీర శంకర్, సముద్ర, రాం ప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన తదితరులు పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ ద్వారా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుండగా, చిన్న సినిమాలను ఆదరించే ప్రేక్షకులకు ఇది చక్కటి అనుభూతిని పంచుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223